# బీఆర్‌ఎస్ పాలనలోనే చేనేతకు గుర్తింపు



దేవరుప్పుల: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- సీఎం కేసీఆర్ కృషితో కుల వృత్తులకు పూర్వవైభవం...
- త్వరలోనే కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్కు
- చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 30: సమైక్య పాలనలో వివక్షకు గురైన చేనేత రంగానికి స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ హయాంలో గుర్తింపు వచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.20లక్షలతో మంజూరైన పద్మశాలీ మండల కల్యాణ మండప నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య అధ్యక్షతన సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. సమైక్య పాలనలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేతరంగం అభివృద్ధి కోసం నేతన్నకు బీమా, ఆసరా పెన్షన్లు, హెల్త్‌కార్డులు, చేనేత మిత్ర వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేతన్నకు బీమాలో 57ఏళ్ల నుంచి 75ఏళ్లకు పెంచామని, చేనేతమిత్ర ద్వారా రూ.3వేలు నేతన్న ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు. జనగామ జిల్లాలోనే ఎక్కువగా ఉన్న కొడకండ్ల మండలానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ టెక్స్‌టైల్ పార్కు మంజూరు చేశారన్నారు. ఈ పార్కుతో నేతన్నల గీత మారుతుందని, అలాగే సంగెంలో టెక్స్‌టైల్స్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సర్కారు ధ్యేయమన్నారు. పద్మశాలీలు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలని సూచించారు. మంత్రి దయాకర్‌రావుకు తమ మద్దతు ఉంటుందని పద్మశాలీలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సర్పంచులు వీరమనేని యాకాంతారావు, పోగు రాజేశ్వరి శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, నర్మెట మాజీ జీడ్పీటీసీ సీ అరుణ, ఎం సుధాకర్, బీ నరేశ్‌చంద్ర, కే కన్నయ్య, డీ నరేశ్, డీ కృపాకర్, శ్రీరాంసుధాకర్, శ్రీరాం వెంకన్న, కే సుదర్శన్, సీ సోమనర్సయ్య, ఆర్ తిరుపతి, సీ స్వరూప, పీ రుశ్యేంద్రం, చిరంజీవి, పాము శ్రీనివాస్, రమేశ్, పోగు గోపినాథ్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

**మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు**

దేవరుప్పుల: కోలుకొండ గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎస్సీ కాలనీ చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ యూత్ నాయకుడు శివ, మాచర్ల హరిబాబు నేతృత్వంలో 10 మంది యువకులు బీఆర్‌ఎస్ చేరగా, వారికి తగిన ప్రాధాన్యత ఇస్తానని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మాచర్ల ప్రవీణ్, ప్రభుదాస్, కుమార్, యాకస్వామి, పల్నాటి మధు, కొడిశాల వెంకన్న, మాచర్ల కొమురయ్య, అరుణ్, మాచర్ల సోమయ్య ఉన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మహ్మద్ ఖాసీం, గుండెకారి శ్రీనివాస్, బానోత్ ఆంజనేయులు ఆధ్వర్యంలో చేరగా, మంత్రి ఎర్రబెల్లి ప్రశంసించారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచ్ సారంగపాణి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

# నిధుల మంజూరుపై హర్షం

- సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కడియం చిత్రపటానికి పాలాభిషేకం
- చాగల్లులో సీసీరోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబర్ 30: మండలంలోని చాగల్లులో సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చిత్రపటానికి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి శనివారం పాలాభిషేకం చేశారు. గ్రామ శివారు కమ్మరిపేట –మంచినీళ్ల బావి వరకు, మంచినీళ్లబావి –చాగల్లు జాతీయ రహదారి వరకు రూ.కోటితో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా ఎన్‌ఆర్‌ఈజీఎస్‌తోపాటు కుడా నిధుల నుంచి రూ.కోటి మంజూరు చేశారన్నారు. సమస్యపై స్పందించి నిధులు మంజూరు చేసి, గ్రామ అభివృద్ధికి కృషి చేసినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్‌కు చాగల్లు, కమ్మరిపేట ప్రజలు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం రజిత, వార్డు సభ్యులు కుమార్, యాకలక్ష్మి, విక్రమ్, రమేశ్, చిరంజీవి, అనిత, విజయ, జయలక్ష్మి, సంతోష్, కడియం యువసేన మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్ సంపత్, మాజీ ఎంపీటీసీలు సామేల్, సత్యనారాయణ, సోషల్ మీడియా ఇన్‌చార్జులు బాస్కుల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఆకుల నర్సయ్య, బీఆర్‌ఎస్ నాయకులు అన్నెపు ఐలయ్య, అన్నెపు కుమార్, లక్ష్మీనారాయణ, ఆవుల ఐలయ్య, ఆకుల రవి, సత్తు రవి తదితరులు పాల్గొన్నారు.

- కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలి
- హైకోర్టు జడ్జి ప్రియదర్శిని
- అనంతాద్రి, వీరభద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు..



కురవి: ఆలయంలో పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి ప్రియదర్శిని

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30: బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు జడ్జి ఎంజీ ప్రియదర్శిని జిల్లా అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా కోర్టులోని వసతులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్ట్ జడ్జి ప్రియదర్శిని కలెక్టర్ శశాంక, డీఈవో రామారావు, జిల్లా వైద్యాధికారి అంబరీష విద్యార్థుల విద్య, వైద్యం గురించి వివరించారు. జిల్లాలో 13వేల మంది విద్యార్థులు విద్యను అభస్యసిస్తున్నారని, 80 శాతం మందికి ప్రభుత్వం ఉచిత భోజన వసతి కల్పిస్తున్నదన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసి, రుచికరమైన భోజనం అందిస్తున్నారని, కళాశాల విద్యార్థులకు పోక్సో కేసులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం సఖీ కేంద్రాలు, షీ టీమ్‌ల పని తీరును వివరించారు. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున్న వారికి ప్రత్యేక కోర్టు వసతి ఏర్పాటు చేసేవిధంగా చూడాలని కోరారు. అనంతరం వివిధ కేసుల గురించి తెలుసుకున్నారు. పట్టణ శివారులోని అనంతాద్రి ఆలయంలో వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, తిరుపతి, సరిత, ఎస్పీ చంద్రమోహన్, ఆర్డీవో అలివేలు తదితరులు పాల్గొన్నారు.

**వీరభద్రస్వామి సన్నిధిలో జడ్జి పూజలు**

కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి ప్రియదర్శిని శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజారులు గోత్ర నామార్చనలు నిర్వహించారు. స్వయంభు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ముఖమండపంలో పూజారులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదం తెలిపారు. ఆనవాయితీ ప్రకారం పూజారులు జడ్జికి పట్టువస్త్రాలు అందజేశారు.

## మంత్రిని కలిసిన కడవెండి నాయకులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 30: కడవెండి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మంత్రి దయాకర్‌రావును పర్వతగిరిలో కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై మాట్లాడారు. కడవెండి రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నక్క రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాషిపాక భిక్షపతి వెంట వెళ్లిన నాయకులు గృహలక్ష్మి పథకంలో మరిన్ని ఇండ్లు కేటాయించాలని కోరారు. ఎస్సీ కాలనీలోని సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గృహలక్ష్మి రెండో విడుతలో మరికొందరి పేర్లు చేర్చుతామని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకుడు కోల యాదగిరి, కాలనీ నాయకులు పడమటింటి చిన్నభిక్షపతి, బాషిపాక అంజయ్య, కత్తుల సుధాకర్, నాయకులు ఉడుత రాజ్‌కుమార్, కృష్ణ, కుమార్, బాల్‌నర్సయ్య ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
సబ్ ఎడిటర్లు కావలెను
ప్రముఖ దినపత్రిక నమస్తే తెలంగాణ
వరంగల్ యూనిట్
కార్యాలయంలో పని చేయడానికి
సీనియర్ సబ్ ఎడిటర్లు/సబ్ ఎడిటర్లు
కావలెను.
తెలుగు భాష, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ మీద పట్టు,
ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్‌గా పని చేసిన అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను
hr@tppl.news మెయిల్ ఐడీకి
ఈ నెల 5 లోగా పంపగలరు.
వివరాలకు 040-23291159

An ISO 9001:2015 Certified Company
అక్షర చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
విలువైన ఆస్తుల అమ్మకం
PRIME PROPERTIES FOR SALE

| | |
|---|---|
| Nakkalagutta Corporate Office | 862 Sq.yds with 15800 sft Central A/c 5 floors building with cellar parking. Side open place plot also |
| Beside REC (NIT) Petrol Pump | 234 Sq.yds with shed (Present Rental income 1.10 Lacks per month) |
| Warangal - Khammam Highway Panthini Village NH 563 Facing Just 12 kms from Wgl Railway Station | 12.03 Acres with Rice Mill. Highway Road Facing 1000 Fts. |
| Gadipally, Gunturpally Adjacent to Kakatiya Smart City D.P.No. 36/2017 | 10 Acres Land (Beside upcoming Airport) |
| Yadadri Adjacent to VIP Cottages | 4.26 Acres |
| Hyderabad to Bangalore Highway NH 44 | Kethireddypally 5.19 Acres |
| Wgl. to KMM Highway Naidu pump Circle Urus Village | 316 Sq.yards plot |
| Dammannapeta Village (Main road, Dammannapet to Zaffargadh Road | 26 Acres |

For more details Contact: 9640564444